


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 6 మే 2024 8 పేజీలు


# ఉద్యమాల గడ్డపై గులాబీ జెండ ఎగిరేనా..??






- ఒకప్పుడు బిఆర్ఎస్ పార్టీకి అడ్డా కరీంనగర్
- అరెస్టులు, వలసలతో పార్టీలో అలజడి
- అన్నితానై నడిపిన వ్యక్తికి.. నేడు మద్దతు కరువు

సూర్య కరీంనగర్ ప్రతినిధి
**బోనాల వెంకటేశ్**

తెలంగాణ ఆవిర్భావం తర్వాత కరీంనగర్ జిల్లాలో ఆధిపత్యాన్ని ప్రదర్శించిన భారత రాష్ట్ర సమితికి అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగిలి ప్రస్తుత లోకసభ ఎన్నికలు సవాల్ గా మారాయి. ఈ ఎన్నికల్లో గులాబీ పార్టీ ప్రభావం తగ్గకుండా ఉండాలని... ఎలాగైనా కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని విజయం సాధించాలని పార్టీ భావిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత పలువురు మాజీ ఎమ్మెల్యేలు, నాయకులు, స్థానిక కార్పొరేటర్లు పార్టీని వదిలి వెళ్లడం పార్టీపై తీవ్ర ప్రభావం చూపుతుంది.పార్టీ అధికారంలోకి ఉన్నప్పుడు చేసిన భూకబ్జాలకు ప్రమేయం ఉన్న కార్పొరేటర్లు అరెస్ట్ అవడం జిల్లాలో చర్చనీయా అంశంగా మారి పార్టీ ప్రతిష్టను దెబ్బతీసింది. దీనికి తోడు ద్వితీయ శ్రేణి నాయకులు కాంగ్రెస్, బిజెపి పార్టీలో చేరడం వల్ల పార్టీకి నష్టం చేకూర్చేలా చేసింది. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అధికారంలో ఉండంగా కరీంనగర్ జిల్లా పార్టీకి పెద్ద దిక్కులా ఉండి పార్టీ అంతర్గత సమస్యలను పరిష్కరిస్తూ అందరిని సమన్వయంతో నడిపిస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లారు. అలాంటి వ్యక్తికి నేడు పార్టీ ఫిరాయింపులు, ఎమ్మెల్యేల ఓటమి ప్రస్తుత ఎన్నికల్లో గెలుపుపై తీవ్ర ప్రభావాన్ని చూపెడుతుంది. ప్రస్తుత పరిస్థితిలో తనకు మద్దతుగా ఉండల్సిన నాయకులు పార్టీలు మరడంపై ఆయన ఒకింత అసహనాన్ని వ్యక్తపరిచారు. ఏది ఏమైనా ఈ ఎన్నికలు బిఆర్ఎస్ పార్టీకి చాలా ప్రతిష్టాత్మకంగ మారడంతో పాటు...కరీంనగర్ జిల్లాలో పార్టీ ఉనికిని ప్రశ్నార్ధకంగా మారకుండా ఉండడానికి విజయం చాలా అవసరం....

## గ్రామీణ ప్రాంతాలకు చేరిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సేవలు

- తెలంగాణలో 28 జిల్లాల్లో వేసవి క్యాంప్‌లు
- హెచ్.సీ.ఏ అధ్యక్షుడు అర్షనపల్లి చొరవతో...

సూర్య, సెంటినరీ కాలనీ

పట్టణాలకే పరిమితమైన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్.సీ. ఏ) సేవలు నేడు పల్లెల్లోకి చేరాయి. హైదరాబాద్ కేంద్రంగా రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ (ఉప్పల్) స్టేడియం లో హెచ్.సీ.ఏ సేవలు నిర్వహిస్తారు. 1931 వ సంవత్సరంలో





హెచ్.సీ.ఏ ఏర్పాటైంది. అంతర్జాతీయ స్థాయి లో ఎందరో క్రీడాకారులను పరిచయం చేసిన ఘనత హెచ్.సీ.ఏ కు దక్కుతుంది. గతం లో 50-50 (వన్ డే) మ్యాచ్ లు, టెస్ట్ మ్యాచ్ లు జరిగేవి. రాను రాను టీ-20 మ్యాచ్ ల ప్రాధాన్యం పెరిగింది. టీ - 20 మ్యాచ్ ల నిర్వహణ 2006 వ సంవత్సరం లో ఇండియా లో ప్రారంభం అయ్యాయి. కాగా దేశంలో ఇండియన్ ప్రీమియం లీగ్ (ఐ.పీ.ఎల్) 18 ఏప్రిల్ 2008 లో ప్రారంభమయ్యాయి. ఇక అప్పటి నుంచి దేశంలో క్రికెట్ సందడి పెరగడంతో పాటు, అన్ని రాష్ట్రాలలో రకరకాల టీ-20 మ్యాచ్ ల నిర్వహణ (మిగతా 2లో)

## సుల్తానాబాద్ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

- ట్రాక్టర్ బోల్తా - ముగ్గురు మహిళలు మృతి

సూర్య - సుల్తానాబాద్

సుల్తానాబాద్ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ట్రాక్టర్ బోల్తా పడి ముగ్గురు మహిళ కూలీలు మృతి చెందారు. ఆదివారం మండలంలోని చిన్నబొంకూరుకు చెందిన మహిళా కూలీలు మియ్యాపూర్ గ్రామంలో మొక్కజొన్న చేనులో పనులు పూర్తి చేసుకొని తిరిగి వస్తుండగా ట్రాక్టర్ (మిగతా 2లో)





## భక్తులతో కిటకిటలాడిన రాజన్నాలయం

సూర్య, వేములవాడ

2 లో



# గ్రామీణ ప్రాంతాలకు చేరిన హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ సేవలు

**(మొదటి పేజి తరువాయి)**

ప్రారంభమైంది. ఈ క్రమంలో క్రీడాకారుల ప్రతిభను బయటకు తీయాలని ఆలోచనతో హెచ్.సీ.ఏ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్.సీ.ఎ అధ్యక్షుడు అర్షనపల్లి జగన్మోహన్ రావు ప్రత్యేక క్యాంపులపై దృష్టి సారించారు. గ్రామీణ ప్రాంతాలలో క్రీడాకారులలో నైపుణ్యం ఉన్న హైదరాబాద్ పట్టణంలో ఉండి నేర్చుకునే పరిస్థితులు లేవని గుర్తించారు. దీనిలో భాగంగా ప్రత్యేక బడ్జెట్ కేటాయించి, తెలంగాణలో 28 జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేశారు. కరీం నగర్, సిరిసిల్ల, గోదావరిఖని ( పెద్దపల్లి) లో ఈ క్యాంప్ లను ఏర్పాటు చేశారు. హెచ్.సీ.ఏ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ (కే.డీ.సీ.ఏ), అధ్యక్షుడు ఆగం రావు,ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు ఈ క్యాంపు లను ఏర్పాటు చేశారు. అండర్ -14, 16, 19, 23 క్రీడాకారులను ఎంపిక చేశారు. ఏప్రిల్-20 నుంచి మే-20 వ తేదీ వరకు(30 రోజులు) ఉదయం 6 గంటల నుంచి 8:30 గంటల వరకు ప్రత్యేక కోచ్ ల ద్వారా గోదావరిఖని జీఎం కాలనీ స్టేడియం లో శిక్షణ ఇస్తున్నాం అని శిక్షణ ఇన్చార్జి డి.కిరణ్ కుమార్ యాదవ్, కోచ్ ఎం.సుదేష్ లు తెలిపారు. 190 మంది విద్యార్థులు , అబ్బాయిలు, 10 మంది అమ్మాయిలు ఈ శిక్షణ శిబిరం కు వస్తున్నారు. ప్రతి రోజూ వ్యాయామం తో పాటు బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్, కీపింగ్ ల పై స్కిల్స్



నేర్పిస్తున్నారు. క్రికెట్ నిబంధనలు నేర్పడం, ఇంగ్లీష్ ఎలా మాట్లాడాలో నేర్పిస్తున్నారు. బ్రేక్ ఫాస్ట్ కింద అరటి పండ్లు, ఎనర్జీ డ్రింక్, బిస్కెట్స్, చల్లటి త్రాగునీరు అందిస్తున్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి అంతర్ జిల్లా మ్యాచ్ లు నిర్వహించే ఆలోచనలో హెచ్.సీ.ఏ ఉన్నట్లు తెలిసింది.

## క్యాంపుకు మంచి స్పందన ఉంది

**-ఇంచార్జ్ డి.కిరణ్ కుమార్ యాదవ్**



హెచ్.సీ.ఏ ఆధ్వర్యంలో కే.డి.సి.ఏ నిర్వహిస్తున్న క్రికెట్ ఉచిత క్యాంపుకు మంచి స్పందన ఉంది. గ్రామీణ ప్రాంతాలకు హెచ్.సీ.ఏ సేవలు చేరాయి. అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశాం.

## హెచ్.సీ.ఎ కి రుణపడి ఉంటాం

**- క్రీడాకారుడు పల్లె సాక్షాత్ రావు**



హెచ్.సీ.ఏ కు రుణపడి ఉంటాం. గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడం మంచి పరిణామం. హెచ్.సీ.ఎ అధ్యక్షుడు జగన్ మోహన్ రావు గారికి కృతజ్ఞతలు.

## క్రీడాకారులకు మెలికలు నేర్పుతాం

**-కోచ్ ఎం.సుదేష్**



నెలరోజులపాటు హెచ్.సీ.ఎ క్యాంపు నిర్వహి స్తున్నం. క్రీడాకారులకు క్రికెట్ లో వివిధ రకాల మెలకువలు నేర్పుతాము. గ్రామీణ ప్రాంతాలకు హెచ్.సీ.ఎ సేవలు విస్తరించడం మంచి పరిణామం.

# ప్రత్యేక పాలనలో ప్రజలకు ఇబ్బందులు

### - స్థానికంగా నివాసం ఉండని ఉద్యోగులు...?

**సూర్య కోనరావుపేట**





గ్రామ పంచాయతీల్లో ప్రస్తుతం ప్రత్యేక అధికా రుల పాలన సాగుతోంది. ఫిబ్రవరి 1 నాటికి సర్ప ంచుల పదవీ కాలం ముగియడంతో ప్రభుత్వం గెజిటెడ్ స్థాయి అధికారులను ప్రత్యేక అధికారు లుగా నియమించి పంచాయతీ బాధ్యతలు అప్పగి ంచింది. మండలంలో 28 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అయితే ప్రత్యేక అధికారులుగా నియా మకమైన గెజిటెడ్ స్థాయి అధికారులు తమ మాతృశాఖతో పాటు అదనంగా అప్పగించిన రెం డు, మూడు గ్రామాల ప్రత్యేక అధికార బాధ్యతల ను కార్యదర్శుల భాగస్వామ్యంతో నిర్వర్తిస్తున్నారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులు క్షేత్రస్థాయి లో అమలు చేయడం, మౌళిక వసతుల కల్పనపై దృష్టి సారించడం వంటి బాధ్యతలు ప్రత్యేక అధికారులకు అప్పగించారు.పంచాయతీల్లో ప్రత్యే క అధికారుల పాలన సవాల్‌గా మారింది. సర్పం చులకు ఉండే బాధ్యతలు ప్రత్యేక అధికారులకు ఉన్నాయి. ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవో, ఎంపీడీవో, మండల ప్రత్యేక అధికారులు కలిసి ప్రతీ 15 రోజులకు లేదా నెల రోజులకు ఒకసారి గ్రామసభలు ని ర్వహించాల్సి ఉంటుంది. ఇంటి పన్నుల వసూళ్ళ, పారిశుధ్య పనులపై దృష్టి సారిస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలి. కానీ ప్రత్యేకాధికారులు వారి శాఖల బాధ్యతలు చూస్తూ పంచాయతీ బాధ్యతలు చూడాల్సి ఉంటుంది. అయితే అటు మాతృశాఖకు న్యా యం చేయలేక ఇటు పంచాయతీల బాధ్యతలు సక్రమంగా చూడలేక ప్రత్యేక అధికారులకు పాలన స వాల్‌గానే మారింది. ఏదేమైనా ఎన్నికలు పూర్తయి ప్రజాప్రతినిధులకు బాధ్యతలు అప్పగించేంత వరకు ప్రజలకు మాత్రం కష్టాలు తప్పేలా లేవు..

**-సమయ పాలన పాటించని పంచాయతీ కార్యదర్శులు**

గ్రామాల్లో సమస్యలు ఎలా ఉంటే మాకేందుకు మా వేతనం అందిందా లేదా అనేది ముఖ్యమనేలా కొందరు పంచాయితీ కార్యదర్శుల పని తీరుపై ప్రజలు మండి పడుతున్నారు. సమస్యల పరిష్కారం కోసం వంచాయితీ కార్యాలయాలకు వెళ్లిన కార్యదర్శులు సమయానికి రావడం లేదని, వచ్చిన కూడా వచ్చామా వెళ్లామా అన్నట్లు మరి కొందరు రెండు, మూడు రోజులు రాకున్న వచ్చినట్లే అన్నట్లు వచ్చిన రోజే రిజిస్టర్లో సంత కాలు పెట్టుకుంటున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. వచ్చిన సంతకాలు పెట్టి వెళ్లడం. పంచా యతీలో ఏం జరిగినా పట్టించుకోకపోవడం కొంత మంది కార్యదర్శుల పనితీరు.స్పెషల్ ఆఫీసర్ పాలనలో గ్రామంలో పలు సమస్యలను చెప్పుతా మంటే స్పెషల్ ఆఫీసర్ నెలకు ఒకసారి వస్తాడు. గ్రామపంచాయతీ కార్యదర్శి చెప్పుతామం టే సమయానికి రాడు, వస్తే వారానికి మూడు రోజులే కార్యాలయంలో ఉంటాడు.ఉపాధి హామీ పథకం దగ్గర ఏం జరుగుతుందో అని కూడా చూడని పరిస్థితిలో కార్యదర్శులు ఉన్నారు. అసలు ప్రభుత్వ నియమాల ప్రకారం ఉదయం 9 గంటలకు కార్యాయలంలోఉండాలి కానీ, అందు కు విరుద్ధంగా ఇక్కడి కార్యదర్శుల కొంతమంది తీరు సపరేటుగా ఉంటుంది. ఆఫీస్ కి ఎప్పుడు వస్తారో తెలియదు ఎప్పుడు వెళ్తారు కూడా తెలియదు. స్థానికంగా సైతం నివాసం ఉండాలని జిల్లా కలెక్టరు పలు మార్లు సమా వేశాల్లో చెప్పుతున్నప్పటికీ ఆ మాటలను సైతం పట్టించు కోకుండా దూర ప్రాంతాల నుండి విధులను నిర్వహిస్తున్నారనే అపవాదు కార్యద ర్శులు ముట్టగట్టుకుంటు న్నారు. స్థానిక ంగా పంచాయితీ కార్యదర్శులు ఉండకపో వడంతో సమస్యల పై పూర్తి స్థాయిలో అవగాహన లేక, స్థానికంగా ఉండే షాడో మాటలను వింటున్నారనే ప్రజలు బాహాటం గా చర్చించుకుంటున్నారు. పంచాయితీ కార్యదర్శు లు తీరు ఇలా ఉంటే మరీ మండల ప్రజాపరిషత్ అధికారులు సైతం వారికి వత్తాసు పలుకు తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అధికారులు నిరంతరం పర్యవేక్షించడంతో పాటు స్థానికంగా కార్యదర్శులుఉండేలా, ప్రజా సమస్య లను వట్టించుకునే విధంగా చర్యలు తీసుకున్న ప్పుడే ప్రజల ఇబ్బందులు తొలగుతాయని మండల ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు నిద్రమత్తును వీడి ప్రజల సమస్యలను పరిష్కారించే విధంగా జిల్లా కలెక్టర్ పట్టించు కోనిచర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## భక్తులతో కిటకిటలాడిన రాజన్నాలయం

**సూర్య, వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, దక్షిణ కాశీగా పేరు గాంచిన, ప్రసిద్ధ శైవక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి సన్నిధిలో భక్తులతో కిటకిట లాడింది. ఆదివారం,పైగా విద్యాసంస్థలకు వేసవి సెలవులు నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుండి అధికసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ముందుగా భక్తులు స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడె మొక్కులతో పాటుగా ఇతర మొక్కలు చెల్లించుకొని భక్తులు స్వామివారి సేవలో తరించారు. భక్తుల రద్దీ సందర్భంగా ఆలయ అధికారులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నారు.





## సుల్తానాబాద్ మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

**(మొదటి పేజి తరువాయి)**

అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ముగ్గురు మహిళ కూలీలు బేతి లక్ష్మి (52), మల్యాల వైష్ణవి(31), పోచంపల్లి రాజమ్మ(54)లు అక్కడికక్కడే మృతి చెందారు. మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో చిన్న బొంకూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వ ఆసుపత్రిలో మృతుల బంధువుల అర్ధనాదాలు పలువురిని కంటతడి పెట్టించాయి. గాయపడిన వారిని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. మృతి చెందిన మహిళల కుటుంబాలను పరామర్శించి ప్రగడ సానుభూతిని తెలియజేశారు. ప్రజల కుటుంబాలకు అండగా ఉంటానని అన్నారు.



## కమీషనరేట్ వ్యాప్తంగా విస్తృతంగా వాహన తనిఖీలు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

లోకసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల కోడ్ వెలువడినందున ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు అక్రమంగా డబ్బు, మద్యం , ఇతర వస్తువులు రవాణా చేసే చర్యలు అడ్డుకట్ట వేసేందుకు పోలీసులు పటిష్ట చర్యలు చేపట్టామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి ఐపీఎస్ తెలిపారు. పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు కమీషనరేట్ వ్యాప్తంగా కరీంనగర్ వన్ టౌన్ , టూ టౌన్ , త్రీ టౌన్ పరిధిల్లోని బస్ స్టాండ్ ఏరియా, కమాన్ చౌరస్తా , మంచిర్యాల చౌరస్తా, గీతాభవన్ చౌరస్తా తో పాటుగా జిల్లావ్యాప్తంగా పోలీస్ స్టేషన్ల వారీగా పలు ప్రాంతాల్లో ఆకస్మికంగా వాహన తనిఖీలు చేపట్టారు. వాహన తనిఖీలతోపాటుగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు సైతం నిర్వహించారు. ఎన్నికల నియమావళి ముగిసే వరకు వాహన తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలు ఎన్నికల నియమావళి పాటించాలని , ఉల్లంఘించి పట్టుబడిన వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని తెలిపారు.

## ప్రమాదంలో గాయపడ్డ యువకుని మృతి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందినాడు. వివరాల్లోకెళ్తే గంగాధర మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన దయ్యాల మనోహర్ (23) అనే యువకుడు శుక్రవారం రాత్రి చొప్పదండి నుండి ఇంటికి వెళ్తున్న క్రమంలో తీగలగుట్టపల్లి వద్ద ఆగివున్న తవేరా వాహనాన్ని ఢీకొట్టడంతో తీవ్ర గాయాల పాల య్యాడు. 108 లో ఆసుపత్రి తరలించగా పరిస్థితి విషమించడంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం రోజు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపినారు.మృతిని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కరీంనగర్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్రస్థాయి బీసీల రాజకీయ మేదోమధన సమావేశంలో పాల్గొన్న జిల్లా బీసీ నాయకులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి బీసీల రాజకీయ మేదోమధన సమావేశంలో జిల్లా బీసీ నాయకులు పాల్గొన్నారు. ఆదివారం బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో బీసీ కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం చట్ట సభల్లో రిజర్వేషన్లు అమలు చేసే పార్టీకే మద్దతు ఇస్తామని చెప్పారు.గత 10



సంవత్సరాలుగా ఓబీసీకి చెందిన ప్రధానమంత్రి ఉన్నా కూడా బీసీలకు ఓరుగపెట్టింది ఏమి లేదని కానీ ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాల వారికి రిజర్వేషన్లు ఏర్పాటు చేశారని అన్నారు.కాబట్టి దేశ వ్యాప్తంగా బీసీల డిమాండ్లను పరిష్కరించే పార్టీకే ఈ ఎన్నికల్లో మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్ , జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నారోజు రాకేష్ చారి, రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు , జగిత్యాల జిల్లా అధ్యక్షుడు బ్రహ్మాండబేరి నరేష్,మహిళా అధ్యక్షురాలు గంగం జలజ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రదేశ్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా రజనీష్ భూక్య

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



తెలంగాణ ప్రదేశ్ లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్ గా కరీంనగర్ కు చెందిన రజనీష్ భూక్య గారిని నియమిస్తూ తెలంగాణ ప్రదేశ్ లీగల్ సెల్, హ్యూమన్ రైట్స్, ఆర్టిఐ డిపార్ట్మెంట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేసినారు. ఈ సందర్భంగా రజినీష్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో తనకు ఈ బాధ్యతలు అప్పగించిన జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ డిపార్ట్మెంట్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణలకు కృతజ్ఞతలు తెలిపారు.



## భూమయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఐఏఎస్ మురళి

**సూర్య, చొప్పదండి**

వడ దెబ్బతో మృతి చెందిన ఎంఈఓ బత్తుల భూమయ్య కుటుంబ సభ్యులను మాజీ ఐఏఎస్ ఆకునూరి మురళి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా భూమయ్య చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.భూమయ్య కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని సూచించారు.



## అవోపా అధ్యక్షునికి అవార్డు ప్రధానం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల ఆవోపా అధ్యక్షుడు, స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ రాజేశుని శ్రీనివాస్ కు ఆదివారం శ్రీ క్రోధి ఉగాది జాతీయ నంది అవార్డు అందజేశారు. శిఖరం ఆర్ట్ థియేటెర్స్ వారి ఆధ్వర్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని లోక్ కళా మచ్ వేదికగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ ఆవార్డును శ్రీనివాస్ కు అందజేశారు. వాసవి మ్యారేజ్ వాట్సాప్ గ్రూప్ గత 5 సంవత్సరముల క్రితం ఏర్పాటు చేసి, ఇప్పటి వరకు ఉచితంగా 334 ఆర్య వైశ్య వధూవరులకు వివాహములు కుదిరించినందుకు, నిరుపేద కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసినందుకు కష్టమ్స్ ప్రిన్సిపల్ కమీషనర్ ఎస్ కే రహమాన్ చేతుల మీదుగా ఈ అవార్డు అందచేసినట్టు ఎ ఎస్ ఐ శ్రీనివాస్ తెలిపారు.



## కాంగ్రెస్ లో చేరిన మాజీ సర్పంచులు

**సూర్య, చొప్పదండి**

కొలిమికుంట తాజా మాజీ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ లో చేరారు. తాజా మాజీ సర్పంచ్ తొ పాటు మాజీ సర్పంచ్ నేరుమాట్ల మల్లేశం, మాజీ వార్డ్ సభ్యులు పోగుల రమేష్,మాచెర్ల రమేష్,వడ్లూరి రాములు, గౌడ సంఘం జిల్లా నాయకులు తాల్లపల్లి తిరుపతి గౌడ్, మోడల్ స్కూల్ విద్యకమిటి మాజీ అద్యక్షులు ఎగోళ్ళపు రాజు గౌడ్,ఆటో యునియన్ మాజీ అద్యక్షులు చొక్కల లక్ష్మణ్,బి అర్ ఎస్ నాయకులు నెల్లి సంపత్,పొత్తూరి తిరుపతి, నెల్లి పర్శయః,మోదుంపల్లి లింగయ్య తో పాటు వంద మంది పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి వేలిచాల రాజేందర్ రావు గెలుపు కోసం కృషి చేయాలని తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య మల్యాల**

మల్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 2000 -2001 సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం కలుసుకున్నారు. మల్యాల మండలంలోని ముత్యంపేట గ్రామంలోని ఓకళ్యాణ మండపంలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు.అప్పుడు చదివిన 35 మంది మహిళలు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. రెండున్నర దశాబ్దాల క్రితం అందరూ కలిసి చదువుకొని పదవ తరగతి పూర్తి అయిన తర్వాత చాలా కాలం తర్వాత ఒకరినొకరు కలుసుకున్న వారు తమ గత స్మృతులను గుర్తు చేసుకొని ఆనందం వ్యక్తం చేశారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకుని జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందర అనిల్ రెడ్డి జన్మదిన వేడుకలు స్పందన అనాధ శరణాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం అనాధాశ్రమంలో నిరుపేద కుటుంబాల పిల్లలకు ఎంతో కొంత సాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు తమ జన్మదిన వేడుకలు వృధా ఖర్చులు చేయకుండా ఇలాంటి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని అనిల్ రెడ్డి తెలిపారు. అనంతరం నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి, విద్యార్థులకు పండ్లు, స్వీట్లు వస్తువులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శీలం సురేందర్ రెడ్డి, మడ్డి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వ్యక్తిపై కేసు

**సూర్య, వీణవంక**

టిఆర్ఎస్ నాయకులు మొలుగు పూర్ణచందర్ టిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఏజెంట్ గాంధీనగర్ హుజురాబాద్ ఎలక్షన్ అథారిటీ నుండి ఎలాంటి అనుమతి లేకుండా వీణవంకలో జరిగిన కేసీఆర్ నిర్వహించిన రోడ్ షోలో బాణాసంచా, టపాకాయలు పేల్చారు. ఈ విషయంపై ఎఫ్ఎస్టి టీం నెంబర్ 2 ఇంచార్జీ నగిరితి రాంకుమార్ ఫిర్యాదు మేరకు మొలుగు పూర్ణచందర్ పై కేసు నమోదు చేయడం జరిగిందని వీణవంక ఎస్ఐ తిరుపతి తెలిపారు.



## బత్తుల భూమయ్య సేవలు మరువలేనివి

### -మాజీ మంత్రి కొప్పుల

**సూర్య, చొప్పదండి**

బత్తుల భూమయ్య ఉద్యోగంతో పాటు సామజిక సేవలోనూ ముందుండే వారని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. వడదెబ్బతో మృతి చెందిన ఎంఈఓ బత్తుల భూమయ్య కుటుంబ సభ్యులను కొప్పుల ఆదివారం పరామర్శించారు. బూమయ్య చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూమయ్య సేవలు మరువలేనివని అన్నారు.ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యులకు సూచించారు.

## పెళ్లి కాలేదని యువకుడు ఆత్మహత్య

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం కోర్కల్ గ్రామానికి చెందిన పూదరి కుమార్ అలియాస్ కుమాల్ (38) కూలీ పనులు చేసుకుంటూ తాగుడుకు అలవాటు పడి పెళ్లి కాలేదని జీవితంపై విరక్తి చెంది శనివారం గడ్డి మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స కోసం ఎంజీఎం ఆసుపత్రి కి తరలించగా చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. మృతుని తల్లి పూదరి ప్రమీల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ తిరుపతి తెలిపారు.

## బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా

**సూర్య-పెద్దపల్లి టౌన్**

బి ఆర్ ఎస్ పార్టీలో ఇమడ లేకపోతున్నాం. గత పది సంవత్సరముల నుండి బిఆర్ఎస్ పార్టీ పటిష్టత కోసం నాయకుల గెలుపు కోసం ఎంతో నిజాయితీగా వ్యవహరిస్తూ, బిఆర్ఎస్ నాయకులు ,కార్యకర్తల మన్ననలు పొందాం. మాకు సహకరించిన మీ అందరికీ రుణపడి ఉంటాం.అయితే ఇప్పుడు ఉన్నటువంటి బి ఆర్ ఎస్ మాజీ ఎమ్మెల్యే వ్యవహార శైలి సరిగా లేనందున బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నానని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జడల సురేందర్ అన్నారు.

## విజయవంతంగా కొనసాగుతున్న మాధవ సేవా సమితిబాల సంస్కార సాధనా వర్గ 2024

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడానికి మాధవసేవ సమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సంస్కార సాధనావర్గ 2024 కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతుంది.మే ఒకటవ తేదీ నుండి పదవ తేదీ వరకు ఈ కార్యక్రమంలో 5వ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న బాల బాలికలకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు మానవ విలువలు క్రమశిక్షణ వేద గణితం సంస్కృత సంభాషణ కోలాటం మొదలగు విషయాలలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇట్టి ప్రోగ్రాంలో భాగంగా ఆదివారం రోజున మాతృ వందనం



కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి వారి తల్లిదండ్రులు పాదాలు కడిగి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న సామల కిరణ్ మాట్లాడుతూ ప్రపంచంలో భారతీయ సంస్కృతి ఉన్నతమైనదని భారతీయ విలువలు ప్రపంచానికి ఆదర్శప్రాయం అని తెలియజేశారు. అదేవిధంగా కుటుంబం యొక్క ప్రాముఖ్యతను గురించి తెలియజేశారు. తల్లిదండ్రులు మన యొక్క సంస్కృతి సాంప్రదాయాలను మన పిల్లలకు నేర్పించినట్లయితే వారు మన సంస్కృతికి వారధిగా నిలబడతారని కుటుంబం యొక్క విలువను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా కార్యవాహ శ్రీ కొండేటి బాలరాజు, పురాణం రాము, గీకురు శ్రీనివాస్,కట్ట వేణుగోపాల్ ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ సందీప్ పాల్గొన్నారు.

# గురువుల ద్వారా నే ఉన్నత స్థానాలు..

**- పూర్వ విద్యార్థుల 20 సంవత్సరాల ఆత్మీయ సమావేశం.. - ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపిన పూర్వ విద్యార్థులు**

**సూర్య మెట్‌పల్లి:**

గురువుల ద్వారానే ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థానాల్లో ఉంటారని పలు రంగాల్లో స్థిరపడిన విద్యార్థులు అన్నారు. పట్టణంలోని ఆర్.బి రెస్టారెంట్ లో శ్రీ వాణీనికేతన్ హైస్కూల్ కి చెందిన 2003-04 వ సంవత్సర పూర్వ విద్యార్థుల సమావేశం నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయులని ఆహ్వానించి వారి చేతుల మీద జ్యోతి ప్రజ్వలన చేసి సమావేశం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ 20 సంవత్సరాల తర్వాత ఉన్నత స్థానాల్లో ఉన్నందుకు గర్వపడు తున్నామని పాఠశాల లో ఆనాడు చదువుకున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయులని పూలమాలలు, శాలువాలతో సన్మాని ంచి జ్ఞాపికలను అందజేశారు. ఉన్నతంగా ఏదిగిన వారిని సన్మాని ంచారు. ఆట పాటలతో ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ప్రధాన ఉపధ్యాయులు సింహాద్రి, అంజయ్య, రాజేశ్వర్, శోభరాణి,నాగేశ్వర్, విద్యార్థులు ఆకుల ప్రవీణ్, పులి మామిడి ప్రవీణ్, తోట సంతోష్, సంగు ప్రతాప్,నిరోషా, పద్మ, జ్యోతి, సిహెచ్ లావణ్య, అజిజ్ ఖాన్, జీవన్ రెడ్డి తోటి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# మాదిగలకు సీట్లు కేటాయించని కాంగ్రెస్ ను చిత్తు చిత్తుగా ఓడిద్దాం..

**- కరీంనగర్ జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు. బెజ్జంకి అనిల్ మాదిగ**

**సూర్య మల్యాల**

పార్లమెంటు ఎన్నికలలో మాదిగలకు సీట్లు కేటాయించిన కాంగ్రెస్ పార్టీ చిత్తుగా ఓడిస్తామని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు అనిల్ మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మాదిగలు బిజెపి కి మద్దతు తెలపడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మతిస్థిమితం కోల్పోయి మాట్లాడు తున్నారని అన్నారు. పది సంవత్సరాలు అధికా రంలో ఉన్నప్పుడు వర్గీకరణ గురించి పట్టించుకోలేదని శ్రీ వర్గీకరణ పట్ల చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ పార్టీ మాదిగల ఓట్లు దండుకోవడానికి కపట నాటకాలు ఆడుతుందని అన్నారు. దేశంలో రిజర్వేషన్లు అమలు అనేది బీజేపీతోనే సాధ్యమని అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడు తున్నాడని తప్పుడు ప్రచారాలు చేస్తున్న మిమ్మల్ని సమాజం నమ్మకండి తెలిపారు. ఎస్సీ వర్గీకరణ కోసం పోరాడిన మాదిగ బిడ్డల్ని జైలులో పెట్టిన క్రూరమైన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. మాదిగల చరిత్రలో శాశ్వతమైన శత్రువు ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమే మాదిగలను అన్ని విధాలుగా అణచివేసిన కేసీఆర్ నేతృత్వంలో బి ఆర్ఎస్ ను భూస్థాపితం చేయాలని అన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధన మాదిగల ఏకైక ఎజెండా అని అది నెరవేర్చే విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అంకిత భావంతో ఉన్నారని అన్నారు అందుకోసం కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి బండి సంజయ్ అత్యధిక మెజార్టీతో గెలిపిస్తాం బిజెపికే మాదిగ జాతి యావత్తు మొత్తం అండగా ఉండాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా అధ్యక్షులుదుమాల గంగారాం మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లాఅధ్యక్షులు రాజయ్య మాదిగబిజెపినాయకులు గాజుల మల్లేశం,గుండేటి గంగారాం సురుగు శ్రీనివాస్ మాదిగ గంగాధర రవి మాదిగబెజ్జంకి సతీష్ మాదిగబోనగిరి కిషన్ మాదిగబొల్లిఅనిల్ మాదిగగంగాధర మల్లేశం పాల్గొన్నారు.





# ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేసిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**

జగిత్యాల లోని పావని కంటి ఆసుపత్రిలో ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యం లో జగిత్యాల నియోజకవర్గ, పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు 12 మంది కి ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ఆదివారం ఉచిత కంటి శస్త్ర చికిత్సలు చేశారు. ఈ కార్యక్రమంలో డా.విజయ్, నాయకులు, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# లింబయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన జువ్వాడి

**సూర్య- కోరుట్ల**


కోరుట్ల నియోజకవర్గంలోని యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ముక్కెర లింబాద్రి పెదనాన్న ముక్కెర పెదలింబయ్య మరణించగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులుజువ్వాడి కృష్ణారావు ఆదివారంగ్రామంలో మృతదేహానికి ఘన నివాళులు అర్పించారు. కృష్ణారావు వెంట కోరుట్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ ,సురేష్ గౌడ్ ముక్కెర లింబాద్రి తదితరులు ఉన్నారు.



# కట్లకుంట లో భారీ చోరి

**సూర్య మేడిపల్లి**

మండలంలోని కట్లకుంట గ్రామంలో శనివారం రోజు అర్ధరాత్రి తాళం వేసివున్న రాంరెడ్డి,కథలాపూర్ రాధ ల ఇండ్లలో దొంగలు ఇండ్ల తాళాలను పగులగొట్టి భారీ చోరి చేశారు.రాంరెడ్డి ఇంటిలో కుటుంబ సభ్యులు రాంరెడ్డి భార్య హారిక ఇద్దరు కూతుళ్లు అంటారు.రాంరెడ్డి ఉపాధి నిమిత్తం గల్ఫ్ లో ఉంటున్నాడు.శనివారం రోజు కుటుంబ సభ్యులు వేములవాడ,కొండగట్టు దైవ దర్శనానికి వెళ్లివచ్చి రాత్రి ఇంటికి తాళం వేసి తల్లిగారి ఇల్లు అయిన జోగిన్ పల్లి కి వెళ్లారు.కథలాపూర్ రాధ ఇంటిలో కూడా ఎవరూ లేకపోవటంతో తాళం వేసి ఉన్న రెండు ఇండ్లలో దొంగలు భారీ చోరి కి తెగబడ్డారు. కథలాపూరు రాధ ఇంటిలో 3గ్రాముల బంగారం,రాంరెడ్డి ఇంటిలో 12తులాల బంగారు ఆభరణాలు,20తులాల వెండి ఆభరణాలు, 15వేల నగదు రూపాయలు పోయినట్లు భాదితులు తెలిపారు.రాధ, హారిక ల పిర్యాదు మేరకు డీ ఎస్పీ ఉమామహేశ్వర రావు, కథలాపూర్ ఏస్ ఐ నవీన్ లు సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీం తో విచారణ చేపట్టారు.







# జగిత్యాల, బాల్కొండ కో ఆర్డినేటర్ సుజీత్ రావును సన్మానించిన పాషా

**సూర్య మెట్‌పల్లి:-**

లోక్ సభ ఎన్నికల్లో భాగంగా నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలోని బాల్కొండ, జగిత్యాల నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ప్రత్యేక కో ఆర్డినేటర్గా కల్వకుంట్ల సుజీత్ రావు నియామకం అయిన సందర్భంగా ఆదివారం కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోద్దిన్ పాషా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అందే మారుతి, కూన గోవర్ధన్, కల్లెడ గంగాధర్, వెంకటగిరి, గద్దల భరత్ తదిరితులు పాల్గొన్నారు



# పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..

**సూర్య మెట్‌పల్లి:-**

మెట్‌పల్లి పట్టణంలోని శ్రీ శ్రీనివాస గురుకుల పాఠశాల 2001-2002 సంవత్సర విద్యార్థులు ఆత్మీయ, అపూర్వ సమ్మేళనన్ని ఆదివారం ఓ ఫంక్షన్ హాల్ నిర్వహించారు. ఈ సమ్మేళనంలో ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానించారు. అలనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఒకరి యోగక్షేమాలు ఒకరు తెలుసుకున్నారు. అనంతరం ఆడిపాడి, సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భూషణ్, రామ్మోహన్, జగదీశ్వర్, తిరుపతి, గంగాభవాని, ప్రసాద్, శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీలో చేరిన రియల్ ఎస్టేట్ వ్యాపారి.

**సూర్య జగిత్యాల అర్బన్**

త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి ని గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తానని రియల్ ఎస్టేట్ వ్యాపారి వేముల రాము అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో కాంగ్రెస్ మహిళ నాయకురాలు శోభారాణి ఆధ్వర్యంలో రాము అతని యువజన సంఘం సభ్యులు దాదాపు 100 మంది జీవన్ రెడ్డి చేతుల మీదుగా కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. అనంతరం రాము మాట్లాడుతూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని ఎంపీగా చూడడమే తమ లక్ష్యమని ఆ దిశగా తమ వంతు విశేష ప్రచారాన్ని నిర్వహిస్తామని, తమ సంఘ సభ్యులతో కలిసి జగిత్యాల నుండి నిజామాబాద్ వరకు ప్రచారం కొనసాగిస్తానని అన్నారు. ఇక్కడ ముఖ్య సలహాదారు ద్యావర సంజీవరాజు, గంగాధర్ గౌడ్, కార్య వర్గ సభ్యులు సతీష్, శేఖర్, ప్రశాంత్, దినేష్, గంగాధర్, బాలు, నర్సయ్య, సందీప్, సురేష్, రాజేష్, సాత్విక్, శేఖర్, రిత్విక్ రంజిత్ రోహిత్ సాకేత్ బన్నీ, విజయ్, అఖిల్, విశాల్, రాజు, సన్నీ, సందీప్, వినయ్, నివేష్, ఇర్ఫాన్, హేమంత్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

# సి-గ్రూప్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఆర్జీ-3 డివిజన్ ఓసిపి -2 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న సి-గ్రూప్ కాంట్రాక్టు కార్మికులకు రక్షణ పరికరాలు తదితర సమస్యలను పరిష్కరించాలని ప్రాజెక్ట్ ఆఫీసర్ కి, సివిల్ డిజిఎం కు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న వినతిపత్రం అందజేశారు. ఈ కాంట్రాక్టు కార్మికులకు టెండర్ వచ్చి నాలుగు నెలలు అవుతున్న టెండర్ షెడ్యూల్ లో రక్షణ పరికరాలు ఇవ్వాలని ఉన్న సంబంధిత



కాంట్రాక్టర్ వాటిని కార్మికులకు ఇవ్వకుండా కాలయాపన చేయడం జరుగుతుందని, ఏడో తేదీన వేతనాలు చెల్లించాలని, ప్రతినెల వేతనాల చిట్టీలు ఇవ్వాలని, సర్క్యులర్ ఉండి కూడా వీటిని కూడా సంబంధిత కాంట్రాక్టర్ అమలు చేయుట లేదని అన్నారు. అదే విధంగా రోజుకి 20 మంది కార్మికులు పని చేయాలని అగ్రిమెంట్ ఉన్నదని, అదనంగా రిలీవర్స్ పేరిట ఏడుగురు కార్మికులు ఉండగా పోటీగా మరో వ్యక్తిని కొత్తగా పనిలో పెట్టడాన్ని నిరసిస్తూ సంబంధిత అధికారులు అయిన పీవో మరియు సివిల్ డీజీఎం లకు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. వీటినే వెంటనే అధికారులు పరిశీలించి కార్మికులకు తగు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మట్ట ఓదెలు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## 7న మంథనికి వస్తున్న రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ని గెలిపించాలని మంథని డివిజన్ కి ఈ నెల 7వ తేదీన రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్ లాల్ శర్మ ప్రచారం చేయడానికి వస్తున్నాడని రామగిరి మండల బీజేపీ పార్టీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గోమోస శ్రీనివాస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని నిర్వహించే ఈ ప్రచారంలో మహిళలు, విద్యార్థులు, రైతులు, కార్మికులు, హాజరు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రామగిరి మండలం అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ అధ్యక్షత వహించగా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సత్య ప్రకాష్ అసెంబ్లీ కోకన్వీనర్ నాంపల్లి రమేష్,మండల ఇంచార్జ్ చిలువరి సతీష్, పట్టణ అధ్యక్షులు తీగల శ్రీధర్, దొంతుల సురేష్,తోట్ల రాజు, కొండు లక్ష్మణ్, మెరుగు శ్రీకాంత్, ధీరజ్, పిడుగు రాజు, కొప్పుల క్రాంతి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డా బహిరంగ సభను విజవంతం చేయండి

**- బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**సూర్య మంథని**



పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఈ రోజు పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రాంగణం లో నిర్వహించే భారీ బహిరంగ సభ కు ముఖ్య అతిథిగా విచేస్తున్న బీజేపీ జాతీయ అధ్యక్షులు జేపీ నడ్డ గారి సభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు వేలాది గా తరలి వచ్చి, బిజెపి పార్లమెంట్ ఎన్నికల సభను విజయవంతం చేయాలని బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఒకప్రకటనలో పిలుపునిచ్చారు.

## మాజీ సీఎం కు జ్ఞాపిక బహుకరణ....

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కు జేఎన్టీయూహెచ్ జేఏసీ జాతీయ బీసీ సంఘం జాతీయ నాయకులు, మున్నూరు కాపు యూత్ రాష్ట్ర కన్వీనర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ మర్యాదపూర్వకంగాకలిసి సింగరేణి లోగో తో రూపొందించిన జ్ఞాపిక ను బహుకరించారు. ఆదివారం ఎన్టిపిసి అతిథి గృహంలో మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ను కలిసిన సందర్భంగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా కొప్పుల ఈశ్వర్ గెలుపు కోసం కార్యకర్తలందరూ పనిచేయాలని మాజీ సీఎం సూచించినట్లు తెలిపారు.



## అర్చకుల సమస్యలను పరిష్కరించాలని సీఎం కి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య నాయకులు కలిసి వారికి వేద ఆశీర్వచనం చేశారు. అర్చకుల సమస్యల గురించి, బ్రాహ్మణ కార్పొరేషన్ పథకాల గురించి మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల వేణుగోపాలాచారి ఆధ్వర్యంలో కలిసిన ప్రభుత్వానికి వివరించి వారి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. వారి నిర్ణయాన్ని స్వీకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతూ, వారి సమస్యలపై ప్రభుత్వపరంగా సహకరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయసారథి, వర్కింగ్ ప్రెసిడెంట్ మోత్కూరి రామేశ్వరరావు, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు మునిపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రఘునందన్, మహిళా అధ్యక్షురాలు దేవులపల్లి వాణి, ప్రధాన కార్యదర్శి గాయత్రి కులకర్ణి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సముద్రాల మాధవి, భాస్కర మూర్తి, విష్ణు దాస్, వంశీ, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య, సెంటినరీ కాలనీ**

8వ కాలనీ లోని శ్రీ వాణి విద్యానికేతన్ హైస్కూల్ లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. 1995 వ సంవత్సరం నుండి 2002 వ సంవత్సరం వరకు విద్యను అభ్యసించిన విద్యార్థులు ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ జి.లక్ష్మణ్ కుమార్ ఈ సమ్మేళనానికి హాజరై మాట్లాడారు. పట్టుదల కృషి తో విద్యార్థులు చదువుకొని ఇంజనీర్లు, లాయర్లు, డాక్టర్లు, ఉన్నత పదవుల్లో స్థిరపడి సమాజంలో గుర్తింపు పొందినందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు రేణుక, ఏం.తిరుపతి, శ్రీనివాస్, మల్లేశం,మల్లేష్, విద్యార్థులు డి.సౌజన్య, రాజ్ కుమార్, బి.శ్రీనివాస్, రామకృష్ణ, పాల్గొన్నారు.



## వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల జిల్లా ఉపాధ్యక్షుడిగా గీస సురేష్

**సూర్య జూలపల్లి**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల జిల్లా ఉపాధ్యక్షుడిగా గీస సురేష్ ఎన్నికయ్యారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లో పనిచేస్తున్న ఉద్యోగులు జిల్లా యూనియన్ ఏర్పాటు చేసుకోగ జూలపల్లి సహకార సంఘంలో సీఈఓ గా పనిచేస్తున్న గీస సురేష్ ను జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షునిగా అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం మాకు సంతోషంగా ఉందని గుండు కరుణాకర్, ఆవుల శ్రీనివాస్, అనిల్, సంపత్, బాలాజీ సింగ్,శివ కుమార్, కొమురయ్య తదితరులు అభినందించారు



## బి.ఆర్.ఎస్ పార్టీకి భారీ షాక్....

**-బి.ఆర్.ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్..**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పట్టణంలోని ఆర్.కె గార్డెన్స్ లో ఆదివారం బి.ఆర్.ఎస్ పార్టీని వీడి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల సురేందర్ చేరారు. బి.ఆర్.ఎస్ నాయకులు అమలపురపు ఆనంద్, సుధాకర్ జయ ప్రకాష్, సుధాకర్ శ్రీకాంత్, దేవనంది సంతోష్, కొట్టే రవి, అడప సంతోష్, అన్వర్, రాజు, దత్తు, సంతోష్, చెలుకల సదయ్య, ఎస్.కే ఆరిఫ్, చారీ, జావేద్, సోమ శ్రీకాంత్, మాడిషెట్టి తిరుపతి, తాళ్ళ కళ్యాణ్, దేవనంది నవీన్, దేవనంది దేవరాజు, వరాల శ్రవణ్, భుత్కూరి రాజు మరియు వారితో పాటు 150 మంది పై చిలుకు బి.ఆర్.ఎస్ కార్యకర్తలు చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, విజయాలకు కృషి చేయాలని ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్, జెడ్పీటీసి లు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## సిరి వైశ్య ఆధ్వర్యంలో సామూహిక పారాయణం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరి వైశ్య మిత్ర సొసైటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘంలో సామూహిక పారాయణ కార్యక్రమం నిర్వహించారు.సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సిరి వైశ్య మిత్ర సొసైటీ ఆధ్వర్యంలో సామూహిక పారాయణ కార్యక్రమం చేపట్టారు.సుమారు వందమంది సుహాసినిలచే ప్రత్యేక పారాయణం గావించారు.సిరి వైశ్యమిత్ర సొసైటీ అధ్యక్షురాలు ఉమాదేవి అల్లాడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఎల్లంకి సురేష్, పబ్బ సుధాకర్,ఎల్లంకి వెంకటేష్,గరిపెల్లి రుక్కయ్య,గంగిశెట్టి నాగరాజు,దుమల శ్రీనివాస్, కక్కిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈత.. జాగ్రత్త సుమా..!!

## - సరదాలు ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దు -చెరువులు,బావుల వద్ద జాగ్రత్త

## - తల్లిదండ్రులు నిఘా పెట్టాలి- కాపాడే ప్రయత్నంలోనూ ప్రమాదాలు

## - సరదాలమాటున పొంచి ఉన్న ప్రమాదాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

**వేసవికాలం వచ్చిందంటే చాలు సేదతీరేందుకు, కాలక్షేపం కోసం ప్రతి ఒక్కరు ఈతపై ఆసక్తి చూపడం సహజం. వేసవి మొదలు కావడంతో చిన్నారులు ఈత కొట్టేందుకు ఆసక్తి చూపుతారు. పెద్దలు సైతం వీలు చూసుకొని ఈత కోసం కొలనులు, చెరువులు, బావుల వద్ద కు వెళ్తారు. ఈత మంచి వ్యాయామం ఆరోగ్యకరం కానీ ఈతను నేర్చుకోకుండా నీటిలో దిగడం ప్రమాదకరం. ఏటా వేసవిలో విషాదాలు కొనసాగుతూనే ఉంటాయి. కాగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త కలిగి ఉండాలి. పిల్లలకు అవగాహన కల్పించాలి వారి కదలికలపై నిఘా ఉంచాలి. మరీ ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని పిల్లల తల్లిదండ్రులు ఎక్కువ శ్రద్ధ పెట్టాలి.**



**-చెరువులు, బావులే ఈతకు నిలయాలు.**

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతంలో ఎక్కువ నీటి కుంటలు, చెరువులు బావులు ఉంటాయి.గ్రామీణ ప్రాంతాల్లోనే చిన్నారులు ఎక్కువగా స్వేచ్ఛగా బయట తిరుగుతారు. అందుకే పొంచివున్న ప్రమాదాల గురించి చిన్నారులకు హెచ్చరించాలి. నిపుణులైన శిక్షకుల పర్యవేక్షణలో ఈత నేర్పించాలి. వారిని కాపాడే ప్రయత్నంలో కొందరు ఈత వచ్చిన వారి ప్రాణాలు కోల్పోతున్నా సంఘటనలు కోకొల్లలుగా చూస్తున్నాము.



**ప్రమాదవశాత్తు నీటిలో మునిగితే.**

ప్రమాదవశాత్తు నీటిలో మునిగితే వారిని వెంటనే బయటకు తీశాక శ్వాస ఆడుతుందా లేదా పరిశీలించాలి. ప్రమాదానికి గురైతే కుడి వైపు తిప్పి పడుకో పెట్టాలి ఒకవేళ నీరు ఎక్కువగా మింగినట్లయితే పొట్టపై నెమ్మదిగా ఒత్తిడితో నీటిని కక్కించే ప్రయత్నం ఆచేయాలి బాధితుడి నోటి ద్వారా కృత్రిమ శ్వాస అందించే ప్రయత్నం చేస్తూ చాతిపై ఒత్తిడి చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. వీలైనంత త్వరగా వైద్యుని వద్దకు తీసుకెళ్లి చికిత్స చేయించారు.

### తగిన జాగ్రత్తలు పాటించాలి.

**- కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై బి ఓంకార్ యాదవ్.**

ఈతకు వెళ్లేవారు అన్ని రకాల జాగ్రత్తలు పాటించాలి. పెద్దల సమక్షంలోనే ఈత కొట్టాలి. పైనుంచి దూకడం నీటి అడుగుకు వెళ్లడం లాంటి విన్యాసాలు చేయవద్దు. ఈత రానివారు ఎట్టి పరిస్థితుల్లో నీటిలోకి దిగవద్దు. వేసవిలో పిల్లల కదలిక పై తల్లిదండ్రులు నిఘా ఉంచాలని కాల్వ శ్రీరాంపూర్ ఎస్ఐ బి ఓంకార్ యాదవ్ సూచించారు.ఈ సందర్భంగా ఆయన సూర్య న్యూస్ తో మాట్లాడుతూ ఎండ వేడిమి తట్టుకోలేక ఈ సమయంలో స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లేందుకు పిల్లలు ఆసక్తి చూపుతారు. ఈత రాని కారణంగా గట్టు మీద ఉండే వారు సైతం ఆగలేక కాసేపటికి నీటిలో దిగుతారు. ఇదే సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. చెరువులు, బోరుబావులు ప్రమాదాలకు నిలయంగా మారుతున్నాయి.కాగా చెరువులు, కుంటలు బావులు,వాగు వంకల్లో దూకడం ద్వారా అడుగున ఉండే బురదలో చిక్కుకుపోయి కూడా కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈత వచ్చిన ఉధృతంగా పారే నీటిలో దూకడం కూడా ప్రమాదమేనని గమనించాలి. ఈ అంశాలపై పిల్లలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత తల్లిదండ్రుల పైననే ఉంటుంది.



సాధ్యమైనంత వరకు పిల్లలను వ్యవసాయ బావుల వద్ద చెరువుల వద్దకు వెళ్లకుండా చూసుకోవాలి. లేదంటే అనుకోని ప్రమాదాలు జీవితకాలపు విషాదాన్ని నింపుతాయని ఎస్ బి ఓంకార్ యాదవ్ వివరించారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేస్తే చూస్తూ ఊరుకోము

### - బీఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన పేరుతో రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేస్తే చూస్తూ ఊరుకోబోమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ హెచ్చరించారు. ఆదివారం సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్ లో బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలను ఎత్తి వేస్తాం,పునః పరిశీలిస్తాం అనే మాటను రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. సిరిసిల్ల అంటేనే పోరాటాల, ఉద్యమాల గడ్డ అని ఇక్కడి ప్రజలు రాజన్న సిరిసిల్ల జిల్లాను పోరాడి సాధించుకున్నారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేయాలని చూస్తే కాంగ్రెస్ నాయకులను జిల్లాలో కాలు పెట్టనియ్యం,ప్రజల్లో తిరగనియ్యమని ఆయన హెచ్చరించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తి వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని,అందుకే జ్యుడీషియల్ కమిషన్ ను కూడా నియమించిందని ఆయన వెల్లడించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ఎత్తి వేసే కుట్ర చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలను తొలగిస్తే రాష్ట్రం మొత్తం రావణ కాష్టంగా మారుతుందని,కాంగ్రెస్ పార్టీ నేతలను నిలదీసి,తరిమికొట్టే పరిస్థితి ఖాయమని మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పేందుకు జిల్లా ప్రజలు సిద్ధంగా ఉన్నారని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాకుండా తరిమి కొడతారని బొల్లి రామ్మోహన్ హెచ్చరించారు.ఇప్పటికైనా జిల్లాలను ఎత్తివేస్తాం,పునః పరిశీలిస్తాం అనే మాటను కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి మానుకోవాలని ఆయన హితువు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ గడ్డం లత, బిఆర్ఎస్ నాయకులు దార్ల సందీప్, ఎండి సత్తార్ ఆవునూరి రమాకాంతరావు గడ్డం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాను తొలగిస్తే మరో ఉద్యమం తప్పదు..

### - జిల్లా పరిరక్షణ సమితి

**సూర్య సిరిసిల్ల టౌన్**

పోరాడి సాధించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లాను తొలగిస్తే ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నేతలను తిరగకుండా అడ్డుకుంటామని జిల్లా పరిరక్షణ సమితి నాయకులు హెచ్చరించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాల ఏర్పాటు గత ప్రభుత్వం చేపట్టగా సిరిసిల్ల జిల్లా ఏర్పాటు కోసం అలుపెరుగని 14 రోజుల ఉద్యమం అనంతరం జిల్లాను సాధించుకున్నామని అన్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలను కుదిస్తామని వస్తున్న వార్తలను పరిగణంలోకి తీసుకొని సిరిసిల్ల జిల్లాను తొలగిస్తే మరో ఉద్యమానికి తెరలేపుతామని,అవసరమైతే ఈప్రాంతాల్లో కాంగ్రెస్ నేతలను తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా పరిరక్షణ సమితి నాయకులు బొల్లి రామ్మోహన్, బుస్స వేణు,కంసాల మల్లేశం,సోమిశెట్టి దశరథ, భాస్కర్,లింగంపల్లి సత్యనారాయణ,దార్ల సందీప్, వీరవేని మల్లేశం యాదవ్,తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుని జన్మదిన వేడుకలు

**సూర్య, వీణవంక**

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మందర అనిల్ రెడ్డి జన్మదిన వేడుకలు స్పందన అనాథ శరణాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం అనాధాశ్రమంలో నిరుపేద కుటుంబాల పిల్లలకు ఎంతో కొంత సాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేయడం జరిగిందని, ప్రతి ఒక్కరు తమ జన్మదిన వేడుకలు వృధా ఖర్చులు చేయకుండా ఇలాంటి నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని అనిల్ రెడ్డి తెలిపారు. అనంతరం నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి, విద్యార్థులకు పండ్లు, స్వీట్లు వస్తువులను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో శీలం సురేందర్ రెడ్డి, మడ్డి అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించిన వ్యక్తిపై కేసు నమోదు..

**సూర్య మెట్‌పల్లి:-**

కులం పేరుతో దూషించిన ఇరుగదిండ్ల వెంకటేష్ అనే వ్యక్తిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై చిరంజీవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం. పట్టణానికి చెందిన విలేకరులు తరి రాజశేఖర్, గట్టిపెల్లి రాజశేఖర్ అనే వ్యక్తులు పట్టణంలోని రెగుంట శివారులో అక్రమంగా మొరం తరలిస్తున్నారని సమాచారంతో అక్కడికి వెళ్ళగా అక్కడే ఉన్న పట్టణంలోని డిడి నగర్ కు చెందిన ఇరుగదిండ్ల వెంకటేష్ అనే వ్యక్తి తరి రాజశేఖర్ ను మీరు ఇక్కడికి ఎందుకు వచ్చారురా మిమ్మల్ని చంపేస్తాను అని బెదిరించి కులం పేరుతో దూషించాడని తరి రాజశేఖర్ ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల జిల్లా ఉపాధ్యక్షుడిగా గీస సురేష్

**సూర్య జూలపల్లి**

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల జిల్లా ఉపాధ్యక్షుడిగా గీస సురేష్ ఎన్నికయ్యారు. ఆదివారం పెద్దపల్లి జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల లో పనిచేస్తున్న ఉద్యోగులు జిల్లా యూనియన్ ఏర్పాటు చేసుకోగ జూలపల్లి సహకార సంఘంలో సీఈఓ గా పనిచేస్తున్న గీస సురేష్ ను జిల్లా ఉపాధ్యక్షునిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో జిల్లా ఉపాధ్యక్షునిగా అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తానని యూనియన్ బలోపేతానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షులుగా ఎన్నిక కావడం మాకు సంతోషంగా ఉందని గుండు కరుణాకర్, ఆవుల శ్రీనివాస్, అనిల్, సంపత్, బాలాజీ సింగ్,శివ కుమార్, కొమురయ్య తదితరులు అభినందించారు

## బి.ఆర్.ఎస్ పార్టీకి భారీ షాక్....

**-బి.ఆర్.ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్..**

**సూర్య-పెద్దపల్లి టౌన్**

పట్టణంలోని ఆర్.కె గార్డెన్స్ లో ఆదివారం బి.ఆర్.ఎస్ పార్టీని వీడి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జడల సురేందర్ చేరారు. బి.ఆర్.ఎస్ నాయకులు అమలపురపు ఆనంద్, సుధాకర్ జయ ప్రకాష్, సుధాకర్ శ్రీకాంత్, దేవనంది సంతోష్, కొట్టే రవి, అడప సంతోష్, అన్వర్, రాజు, దత్తు, సంతోష్, చెలుకల సదయ్య, ఎస్.కే ఆరిఫ్, చారీ, జావేద్, సోమ శ్రీకాంత్, మాడిషెట్టి తిరుపతి, తాళ్ళ కళ్యాణ్, దేవనంది నవీన్, దేవనంది దేవరాజు, వరాల శ్రవణ్, భుత్కూరి రాజు మరియు వారితో పాటు 150 మంది పై చిలుకు బి.ఆర్.ఎస్ కార్యకర్తలు చేరారు. వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి కాంగ్రెస్ పార్టీ అభ్యున్నతికి, విజయాలకు కృషి చేయాలని ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్, జెడ్పీటీసి లు, కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సిరి వైశ్య ఆధ్వర్యంలో సామూహిక పారాయణం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరి వైశ్య మిత్ర సొసైటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘంలో సామూహిక పారాయణ కార్యక్రమం నిర్వహించారు.సిరిసిల్ల ఆర్యవైశ్య సంఘంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో సిరి వైశ్య మిత్ర సొసైటీ ఆధ్వర్యంలో సామూహిక పారాయణ కార్యక్రమం చేపట్టారు.సుమారు వందమంది సుహాసినిలచే ప్రత్యేక పారాయణం గావించారు.సిరి వైశ్యమిత్ర సొసైటీ అధ్యక్షురాలు ఉమాదేవి అల్లాడి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు ఎల్లంకి సురేష్, పబ్బ సుధాకర్,ఎల్లంకి వెంకటేష్,గరిపెల్లి రుక్కయ్య,గంగిశెట్టి నాగరాజు,దుమల శ్రీనివాస్, కక్కిరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## చింత చెట్టు కూలి మూడు వాహనాలు ధ్వంసం

**సూర్య,వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్లే వీఐపీ పార్కింగ్ రోడ్డు దారిలో పార్వతీ పురం ధర్మశాలల వెనక భాగంలో గత ఎన్నో ఏళ్లుగా ఉన్న చింత చెట్టు మొదలు భాగం పూర్తిగా పుచ్చిపోయి ఒక్కసారిగా ఆదివారం మధ్యాహ్నం కుప్పకూలింది. దాని కింద నీడ కోసం పార్కు చేసిన రెండు కార్లు, అదే దారిలో వెళ్తున్న పోలీస్ శాఖకు చెందిన డాగ్ స్క్వాడ్ వాహనం మొత్తం మూడు వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగపోవడంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.

## మూడు దశాబ్దాల ముచ్చట...

# ముప్పయి ఏండ్ల తరువాత ఒకే వేదికపై మిత్రబృందం

**సూర్య సిరిసిల్ల టౌన్**

మూడు దశాబ్దాల ముచ్చట...ముప్పయి ఏండ్ల తరువాత ఒకే వేదికపై మిత్రుబృందం.... జ్ఞాపకాల నెమరు కళ్లు చెమర్చిన వైనం ఇది.ఇక్కడే పుట్టి, ఇక్కడే పెరికి,ఇక్కడే చదువుకొని ఎక్కడెక్కడో స్థిరపడ్డ వాళ్లంతా మూడు దశాబ్దాల తర్వాత ఒక్కచోట చేరిన అపూర్వ ఘట్టం ఇది.మూడు దశాబ్దాల తర్వాత దోస్తులంతా ఒక్కచోట చేరిన అపూర్వగట్టమిది. సిరిసిల్ల పట్టణంలోని సాహితీ విద్యాసంస్థ పాఠశాలలు 1994-95 సంవత్సరంలో పదో తరగతి చదివిన అప్పటి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం రోజున సిరిసిల్ల వాసవి గార్డెన్లో ఆవిష్కృతమైంది.నాడు పాఠాలను బోధించిన గురువులను సాదరంగా ఆహ్వానించి వారికి పాదాభివందనం చేస్తూ వారికి పూలమాలలు,శాలువాలతో ఘన సత్కారం





చేశారు.సుమారు మూడు దశాబ్దాల కింద విడిపోయిన మిత్రులంతా కలసి చేసుకున్న సంబరం.కలసి చదువుకున్న స్నేహితులు కాల గమనంలో ఉద్యోగాలు,ఉపాధి మార్గాల పేరిట వివిధ ప్రాంతాలకు వలస వెళ్లిపోయిన గతం. యాంత్రికంగా మారిపోయిన జీవన యానంలో ఎక్కడో తెలియని వెలితి.దాన్ని పూడ్చడమెలాగో తెలియనీ అనిశ్చితి.అప్పుడు తట్టిందో ఆలోచన. వాళ్లకు ఇన్నేళ్లుగా దూరమైన ఆనందం అక్కడెక్కడో చదువుకున్న పాఠశాలలో వదిలేసుకున్నట్లు గుర్తొచ్చింది..అంతే ఎక్కడెక్కడో ఉన్న చిన్న నాటి స్నేహితులందరికీ కబురు వెళ్లింది.ఐదో తేదీన కలుసుకుందామని నిర్ణయం జరిగింది.అంతే అందరూ కలిపారు.గతం తాలూకు జ్ఞాపకాలన్నీ నెమరు వేసుకున్నారు.గుర్తు పట్టరాకుండా మారిపోయిన ఆకారాలను మెల్లమెల్లగా ఆనవాళ్లు పట్టుకున్నారు. కలిసి చిన్ననాడు చేసిన అల్లరి చేష్టలు,చిలిపి పనులు అన్నీ మనసు మాటల్లోంచి తన్నుకుని వచ్చేశాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంత మాట్లాడుకున్నా తరగని సంగతులు వాళ్లకు సొంతం అయ్యాయి.ఆటపాటలు,విందు వినోదాల్లో మునిగి తేలారు.బరువైన అనుభవాలతో తిరిగి సొంత గూటికి పయనమయ్యారు.మళ్లీ మళ్లీ కలుసుకునేందుకు తీర్మానించుకున్నారు. అందరమూ ఒక్కటైనందుకు ఆనందంతో తన్మయులయ్యారు.

## చింత చెట్టు కూలి మూడు వాహనాలు ధ్వంసం

**సూర్య,వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ రాజన్న దర్శనానికి వెళ్లే వీఐపీ పార్కింగ్ రోడ్డు దారిలో పార్వతీ పురం ధర్మశాలల వెనక భాగంలో గత ఎన్నో ఏళ్లుగా ఉన్న చింత చెట్టు మొదలు భాగం పూర్తిగా పుచ్చిపోయి ఒక్కసారిగా ఆదివారం మధ్యాహ్నం కుప్పకూలింది. దాని కింద నీడ కోసం పార్కు చేసిన రెండు కార్లు, అదే దారిలో వెళ్తున్న పోలీస్ శాఖకు చెందిన డాగ్ స్క్వాడ్ వాహనం మొత్తం మూడు వాహనాలు ధ్వంసం అయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగపోవడంతో అందరూ ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు.



## జిల్లాను తొలగిస్తే మరో ఉద్యమం తప్పదు..

**- జిల్లా పరిరక్షణ సమితి**

**సూర్య సిరిసిల్ల టౌన్**

పోరాడి సాధించుకున్న రాజన్న సిరిసిల్ల జిల్లాను తొలగిస్తే ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నేతలను తిరగకుండా అడ్డుకుంటామని జిల్లా పరిరక్షణ సమితి నాయకులు హెచ్చరించారు.సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక పరిపాలన సౌలభ్యం కోసం కొత్త జిల్లాల ఏర్పాటు గత ప్రభుత్వం చేపట్టగా సిరిసిల్ల జిల్లా ఏర్పాటు కోసం అలుపెరుగని 14 రోజుల ఉద్యమం అనంతరం జిల్లాను సాధించుకున్నామని అన్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలను కుదిస్తామని వస్తున్న వార్తలను పరిగణంలోకి తీసుకొని సిరిసిల్ల జిల్లాను తొలగిస్తే మరో ఉద్యమానికి తెరలేపుతామని,అవసరమైతే ఈప్రాంతాల్లో కాంగ్రెస్ నేతలను తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా పరిరక్షణ సమితి నాయకులు బొల్లి రామ్మోహన్, బుస్స వేణు,కంసాల మల్లేశం,సోమిశెట్టి దశరథ, భాస్కర్,లింగంపల్లి సత్యనారాయణ,దార్ల సందీప్, వీరవేని మల్లేశం యాదవ్,తదితరులు ఉన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేస్తే చూస్తూ ఊరుకోము

**- బీఆర్ఎస్ నేత బొల్లి రామ్మోహన్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల పునర్విభజన పేరుతో రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేస్తే చూస్తూ ఊరుకోబోమని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొల్లి రామ్మోహన్ హెచ్చరించారు. ఆదివారం సిరిసిల్లలోని ప్రెస్ క్లబ్ లో బిఆర్ఎస్ నాయకులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొల్లి రామ్మోహన్ మాట్లాడుతూ జిల్లాలను ఎత్తి వేస్తాం,పునః పరిశీలిస్తాం అనే మాటను రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలని అన్నారు. సిరిసిల్ల అంటేనే పోరాటాల, ఉద్యమాల గడ్డ అని ఇక్కడి ప్రజలు రాజన్న సిరిసిల్ల జిల్లాను పోరాడి సాధించుకున్నారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు.రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేయాలని చూస్తే కాంగ్రెస్ నాయకులను జిల్లాలో కాలు పెట్టనియ్యం,ప్రజల్లో తిరగనియ్యమని ఆయన హెచ్చరించారు.రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తి వేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని,అందుకే జ్యుడీషియల్ కమిషన్ ను కూడా నియమించిందని ఆయన వెల్లడించారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కొరకు కొత్త జిల్లాలను ఏర్పాటు చేస్తే,కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని ఎత్తి వేసే కుట్ర చేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా ఏర్పడిన జిల్లాలను తొలగిస్తే రాష్ట్రం మొత్తం రావణ కాష్టంగా మారుతుందని,కాంగ్రెస్ పార్టీ నేతలను నిలదీసి,తరిమికొట్టే పరిస్థితి ఖాయమని మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లాను ఎత్తివేసేందుకు కుట్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెప్పేందుకు జిల్లా ప్రజలు సిద్ధంగా ఉన్నారని పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి డిపాజిట్ కూడా రాకుండా తరిమి కొడతారని బొల్లి రామ్మోహన్ హెచ్చరించారు.ఇప్పటికైనా జిల్లాలను ఎత్తివేస్తాం,పునః పరిశీలిస్తాం అనే మాటను కాంగ్రెస్ ప్రభుత్వం,సీఎం రేవంత్ రెడ్డి మానుకోవాలని ఆయన హితువు పలికారు. ఈ విలేకరుల సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ గడ్డం లత, బిఆర్ఎస్ నాయకులు దార్ల సందీప్, ఎండి సత్తార్ ఆవునూరి రమాకాంతరావు గడ్డం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





## పోపా ఆధ్వర్యంలో ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు

**సూర్య సిరిసిల్ల టౌన్**

పద్మశాలి ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాజన్న సిరిసిల్ల ఆధ్వర్యంలో ఆదివారం రోజున ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను కుసుమ రామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు.ఈ సందర్భంగా పోపా ప్రధాన కార్యదర్శి కనుకుంట్ల పున్న%శీ% చందర్ మాట్లాడుతు అన్ని సామాజిక వర్గాలకు చెందిన విద్యార్థిని,విద్యార్థులకు నెల రోజుల శిక్షణ కోసం ఉచితంగా స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను పోపా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు వివరించినారు.8వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీషు బోధిస్తున్నట్లు తెలిపారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 125 మంది విద్యార్థులు తమ పేర్లను నమోదు చేసుకున్నట్లు వివరించినారు.10 మంది ఇంగ్లీష్ విషయ నిపుణులచే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.ఇంగ్లీష్ బాషా పట్ల విద్యార్థుల్లో ఉన్న వ్యాకులత తొలగించడం కోసం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.పోపా సభ్యులు గాజుల ప్రతాప్ స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులను ప్రారంభించి మాట్లాడుతూ పోపా అత్యుత్తమ ఉపాధ్యాయులచే విద్య భోధన చేస్తున్నదని, ఏటువంటి విషయాన్నైనా నేరుగా అడిగి తమ సందేహాలను తీర్చుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కుసుమ రామయ్య ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మోతిలాల్,దూస రఘుపతి, మచ్చ ఆనందం,వాసాల హరి ప్రసాద్,బైరి రవీందర్,కొక్కుల శ్రీనివాస్,నాగుల శ్రీనివాస్, అంకారపు జ్ఞనోభ,ఆడేపు వేణు,శ్రీపతి భూమేష్, ఇంగ్లీష్ విషయ నిపుణులు బూర శ్రీనివాస్, గెంట్యాల భూమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## యారన్ సబ్సిడీ పై 8న సమావేశం

**సూర్య సిరిసిల్ల టౌన్**



మే 8 బుధవారం రోజున 10% యారన్ సబ్సిడీ కోసం జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మూషం రమేష్ పిలుపునిచ్చారు. సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భద్రావతి సొసైటీ వద్ద పవర్లుమ్ యూనియన్ వార్డుల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పవర్లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి సమస్యలను పెద్ద ఎత్తున ప్రస్తుత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవడంలో భాగంగా మే 8 బుధవారం రోజున సాయంత్రం 4 గంటలకు నెహ్రూ నగర్ భవాని ఫంక్షన్ హాల్ లో పవర్లూమ్ కార్మికుల విస్తృత స్థాయి సమావేశాన్ని జరపాలని, అదేవిధంగా ప్రస్తుతం జరగబోయే పార్లమెంటు ఎన్నికలలో కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న బిజెపిని ఓడించాలని కార్మిక చట్టాలు హక్కుల రక్షణ కొరకు ఇండియా కూటమిలో భాగస్వామి అయిన కాంగ్రెస్ పార్టీకి పవ ర్లూమ్ వర్కర్స్ యూనియన్ పూర్తిస్థాయిలో మద్దతు తెలిపారు.ఈ సమా వేశంలో పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ, గుండు రమేష్,సబ్బని చంద్రకాంత్,కంది మల్లేశం,బెజుగం సురేష్, సదా నందం, దశరథం, దామోదర్, గణేష్, విజయ్, ప్రసాద్, తిరుపతి, పోచమల్లు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో గంజాయి మత్తు....

## - నిరోధించడంలో నిఘా విభాగం వైఫల్యం?

**సూర్య వేములవాడ టౌన్**

ఒకప్పుడు పట్టణాలకు పరిమితమైన గంజాయి మత్తు నేడు పల్లె వరకు చేరింది. టీనేజీ నుండి మొదలు కాలేజీ వరకు మొదట గుట్కా, పాన్ మసాలా, సిగరెట్, మద్యం వంటి వాటిని స్టైల్ ఫ్యాషన్ గా మొదలుపెట్టిన యువత ప్రమాదకరమైన మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారుతున్నారు. చదువుకోవాల్సిన వయసులో ఎంతో భవిష్యత్తు ఉన్న యువత గంజాయి మత్తుకు బానిసలుగా మారి ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో యువకులను లక్ష్యంగా చేసుకొని మత్తుకు బానిసలుగా మార్చుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళుతుంటారు. వారి పిల్లలను లక్ష్యంగా చేసుకొని మత్తుకు బానిసలుగా మార్చి వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నారు. మత్తుకు బానిసలుగా మారిన యువకులు మత్తు కోసం ఎంతకైనా తెగిస్తున్నారు. పెళ్లిళ్ల భరతులకు వినాయక నవరాత్రి ఉత్సవాలకు యువత



గంజాయి మత్తుకు ఎక్కువగా బానిసలుగా మారే అవకాశాలు ఉన్నాయి. ఉత్సవాల సందర్భంగా యువత రాత్రులు బయట తిరుగుతూ మత్తుకు ఆకర్షితులయ్యే ఆస్కారం ఎక్కువగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి అక్రమ రవాణా చాప కింద నీరుల సాగుతుంది. పోలీసులు ఎక్కడికి అక్కడ గంజాయి పై ఉక్కు పాదం మోపిన అక్రమార్కులు మాత్రం ఏదో విధంగా గంజాయిని పల్లెలకు చేర్చుతున్నారు.

### తల్లిదండ్రులే కారణం...

యువత మత్తుకు బానిసలుగా మారడానికి ముఖ్య కారణం తల్లిదండ్రులే పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించకపోవడం అతిగారావం అడిగినంత ఇవ్వడం కనీసం ఏం చేస్తున్నారు ఎక్కడికి వెళ్తున్నారని అని అడగకపోవడంతో యువత చెడు మార్గాలకు ఆకర్షితులై మత్తుకు బానిసలుగా మారుతున్నారు. గంజాయి అక్రమ రవాణా నిరోధించడంలో పోలీసులు ఎప్పటికప్పుడు నిఘా నిర్వహిస్తూ గంజాయి పై ఉక్కు పాదం మోపుతున్నప్పటికీ మత్తుకు బానిసలైన యువకులు అదే మత్తు కోసం విక్రయదారులుగా మారి దొరికిపోతున్నారు. కానీ అసలు సూత్రధారులు మాత్రం మరొకరిని ఎంచుకొని తమ వ్యాపారాన్ని ఏదో విధంగా కొనసాగిస్తున్నారు. ఇకనైనా పోలీసులు గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి మత్తుకు బానిసలైన యువతను గుర్తించి వారితోపాటు వారి తల్లిదండ్రులకు సైతం కౌన్సిలింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉంది. అలాగే నిఘా విభాగ వ్యవస్థను పటిష్టం చేసి చాప కింద నీరుల సాగుతున్న మాదకద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రజా ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేకూరుస్తాం

## - మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య,వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ పట్టణంలోని తెలంగాణ మేరు కుల సంఘాల ఐక్య వేదిక అధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన రాష్ట స్థాయి మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనం లో ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం వారు తమను ఏ మాత్రం పటించుకోలేదని,అసలు మా కులం ఒకటి ఉందని కూడా వారు గుర్తించలేదన్నారు.మేరు కులస్తులకు కార్పోరేషన్ ఏర్పాటు చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, అందుకు సహకరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలిపారు.అనంతరం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట స్థాయి మేరు కులస్తుల ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానించిన కుల పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబించిన బీఆర్ఎస్ పార్టీకి



ఎలాగైతే ఓటుతో గుణపాఠం తెలిపారో, దేశంలో కూడా బిజెపిని కూడా తరిమి కొట్టడానికి మీ భాగస్వామ్యం కావాలన్నారు.రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తూ ముందుకు పోతున్నామని, అందులో భాగంగా రాష్ట్రంలోని 16 కులాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేశామని గుర్తు చేశారు.దేశంలో ప్రజల స్థితిగతులను వారి జీవన విధానాలను పరిశీలించడానికి భారత్ జోడో యాత్రను నిర్వహించడం జరిగిందని,కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే కుల గణన చేపడుతూ ఎవరెంత?వారికి అంత ?? అనే నినాదంతో ముందుకు పోతూన్నామన్నారు.దేశ సంపాదనను బిజెపి ప్రభుత్వం కొంతమందికే పంచి పెడుతుందని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తామన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తోడ్పాటు అందించి,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్,రాష్ట్ర మేరు జేఏసీ చైర్మన్ మునిగాల రాము, మేరు సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఓదెల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు మంతెన దుర్గేశ్,మోతే అనిల్, శంకర్,సాయి కృష్ణ,మేరు కుల కార్య నిర్వాహక ప్రచార కార్యదర్శి, వికలాంగుల జె ఏ సి కో-కన్వీనర్ ఓదెల నరేష్, రుద్రంగి జడ్పీటీసీ గట్ల మీ నయ్య,కీర్తి శేఖర్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు,మేరు కుల బాంధవులు పాల్గొన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో వ్యక్తి మృతి

## - వైద్యుల నిర్లక్ష్యమే మృతికి కారణం అంటున్న బంధువులు - ఆసుపత్రి ఫర్నిచర్ ను ధ్వంసం చేసిన బంధువులు

**సూర్య- కోరుట్ల**

కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేక ఓ వ్యక్తి మృతి చెందాడు. మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన ముజ్జు



అనే వ్యక్తి నీ ఆదివారం సాయంత్రం చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తీసుకురాగా సకాలంలో డాక్టర్లు అందుబాటులో లేక ముజ్జు వైద్యం అందక మృతి చెందాడని బంధువులు ఆరోపించారు. బంధువులు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో కోపోద్రికులై ఆసుపత్రి ఫర్నిచర్ తో పాటు అద్దాలను ధ్వంసం చేశారు. ప్రభుత్వం ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ సేవలు అందిస్తామని చెబుతున్న వైద్యులు మాత్రం అందుబాటులో లేకపోవడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాసుపత్రు ల లో ఉన్నతాధికారులతోపాటు వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటు లో ఉంటూ సమయపాలన పాటించాలని ప్రజలు కోరుతున్నారు.





# అంజన్న ను దర్శించుకున్న జగిత్యాల అడిషనల్ జడ్జి

**సూర్య మల్యాల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీఆంజనేయు స్వామి వారిని ఆదివారం జగిత్యాల అడిషనల్ జడ్జి నారాయణ దర్శించుకున్నారు వారికి ఆలయ అధికారులు అర్చకులు స్వాగతం పలికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# రాజన్న గోశాలకు 21 టన్నుల పశుగ్రాసం వితరణ

**సూర్య,వేములవాడ**

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి వారి నాంపల్లి గుట్ట కింద గల 3 వ గోశాలకు ఆదివారం 21 టన్నుల వరిగడ్డిని భక్తులు, రైతులు వితరణ చేయడం జరిగిందని,గోశాలకు పశుగ్రాసం వితరణ చేసే భక్తులు,రైతులు నాంపల్లి గుట్ట కింద గల మూడవ గోశాలలకు మాత్రమే తీసుకురావాలని ఆలయ అధికారులు విజ్ఞప్తి చేశారు.



# అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య, వీణవంక**

వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో పంజాల కుమారస్వామి గౌడ్ (48) అక్రమంగా ప్రభుత్వ అనుమతులు లేకుండా బెల్టు షాపు నిర్వహిస్తున్నాడు. కాగా ప్రజలకు ఎక్కువ ధరలకు మద్యం అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాడనే ఖచ్చితమైన సమాచారం రాగా, వెంటనే అతని షాపు ను తనిఖీ చేయగా రూ. 16,120 విలువ గల మద్యం లభించింది. మద్యంతో పాటు పంజాల కుమారస్వామి ని పోలీస్ స్టేషన్ తీసుకొని వచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తిరుపతి తెలిపారు. అదే విధంగా ఎవరు కూడా ఎలాంటి బెల్టు షాపులు నడుపరాదని, ఎవరైనా బెల్టు షాపులు నిర్వహిస్తే చట్ట పరిధిలో కఠినమైన చర్యలు తీసుకోబడునని, చట్టాన్ని ఎవరు ఉల్లంగించిన ఉపేక్షించేది లేదని తెలిపారు.



# చలివేంద్రం ఏర్పాటు

**సూర్య తిమ్మాపూర్**

తిమ్మాపూర్ మండలం ఎల్ఏండి కాలనీ ఎస్బిఐ బ్యాంకు దగ్గర మహాత్మా నగర్ గాంధీ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి గాంధీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.